# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మంగళవారం 27 మే 2025

## కడప చేరుకున్న సీఎం

కడప మే 26, ప్రభాతవార్త బ్యూరో




జిల్లాలో మూడు రోజులపాటు జరగనున్న మహానాడు కార్యక్రమంలో పాల్గొనేందుకు సోమవారం గన్నవరం విమానాశ్రయం నుండి బయలుదేరి కడప విమానాశ్రయానికి సాయంత్రం 7:35 గంటలకు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. కడప విమానాశ్రయంలో జిల్లా టిడిపి అధ్యక్షుడు, పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులు రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, జిల్లాకలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ లు ముఖ్యమంత్రికి.. పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం మహానాడు ప్రాంగణానికి సాయంత్రం 7.40 గంటలకు రోడ్డు మార్గాన బయలుదేరి వెళ్లారు.

## మహానాడులో కడపకు బాబు

# 'వరాలు' ప్రకటించేనా?

### రాయలసీమ అభివృద్ధిపై మహానాడులో తీర్మాణం చేయనున్న టీడీపీ

రాజంపేట అర్బన్, మే 26, ప్రభాతవార్త:



రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ మహా పండుగ మహానాడులో కడప గడపకు పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరాలు ప్రకటిస్తారా? రాయలసీమ అభివృద్ధిపై మహానాడులో తీర్మాణానికి రంగం సిద్ధం చేశారా? మహానాడు తీర్మాణంతో పాటు కడప జిల్లాకు లబ్ది చేకూరేలా జిల్లా చరిత్రలో తెలుగుదేశం పార్టీ నిలిచిపోయేలా విధాన ప్రకటన చేస్తారా? అవుననే సమాధానం జిల్లాలోని మెజార్టీ నేతల్లో వినిపిస్తుంది. మహానాడును కడపలో నిర్వహించాలని పార్టీ అధినేత నిర్ణయం తీసుకున్న మరుక్షణమే కడప జిల్లా సర్వతోముఖాభివృద్ధిపై చంద్రబాబు రూట్ మ్యాప్ సిద్ధం చేశారని కూడ ముఖ్య నేతలు చెబుతున్నారు. పార్టీ అధినేత పట్ల, అందులోనూ కడపలో మహానాడు నిర్వహిస్తున్న నేపథ్యంలో వరాలు ప్రకటిస్తారన్న విశ్వాసం, ఆశా పార్టీ నేతల్లో ఉండటం సహజమే. అయితే కీలక ప్రకటన ఏమి చేస్తారన్నదే సస్పెన్స్. ఇంతవరకు అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్న కడప జిల్లా ప్రజలు అందరూ ఊహించిన విధంగా అటు పరిశ్రమలకు సంబంధించి కానీ మరే ఇతర విధాన నిర్ణయం ఇప్పటి వరకు వెలువడలేదు. కాదంటే కడప, చిత్తూరు జిల్లాలకు సాగునీటి విశయంలో అతి పెద్దదైన హంద్రినీవా సుజల స్రవంతికి బడ్జెట్‌లో 3240కోట్లు కేటాయించడం, గాలేరు నగరి ప్రాజెక్టుకు 1350కోట్లు కేటాయించడం తప్పితే సంతోషకరమైన అంశాలు ఏమి లేవు. జగన్ హయాంలో చేపట్టిన కొప్పర్తి పారిశ్రామిక వాడ అభివృద్ధికి కేంద్రం నిధులు కేటాయించడంతో కూటమి ప్రభుత్వం చొరవతోనే భారీ పరిశ్రమలు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటి వరకు జరిగిన కొప్పర్తి అభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగలేదు. కాదంటే కొత్తగా అనంతపురం జిల్లాలో కియా పరిశ్రమ ఏర్పాటుచేసిన స్థాయిలోనే పెద్ద కంపెనీ ఏదైనా కడప గడపలో ఏర్పాటుఅయితే నిరుద్యోగ సమస్యకు పులిస్టాప్ పడినట్టే. ఇక వైఎస్ హయాంలో ప్రాణం పోసుకున్న కడప స్టీల్ ప్లాంట్‌కు నేటికి మోక్షం రాలేదు. చంద్రబాబు కడప స్టీల్ ప్లాంట్ ప్రారంభంపై ఇప్పటికే జిందాల్ కంపెనీతో చర్చలు జరిపినట్లు సమాచారం ఉంది. అయితే కోస్తాంధ్రలో బారీ సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు ఒక ప్రముఖ కంపెనీ ముందుకు వచ్చిన నేపథ్యంలో అక్కడ భూముల కేటాయింపు కూడ జరిగింది. అయితే అదే సంధర్భంగా కడప స్టీల్ ప్లాంట్‌పై కూటమి ప్రభుత్వం ఎలాంటి ప్రకటన వెలువడలేదు. ఈ నేపథ్యంలో స్టీల్ ప్లాంట్‌కు ఇకనైనా మోక్షం వస్తుందా అన్న భ్రమలో ప్రజలు ఉన్నారు. ఇకపోతే ప్రక్కనే ఉన్న అనంతపురం జిల్లాలో పెద్దఎత్తున పరిశ్రమలు రాబోతున్నాయి. హైదరాబాద్, బెంగుళూరు రోడ్డులో ఓర్వకల్లు సమీపంలో యాపిల్ గ్రీన్ సిటి ఏర్పాటు అవుతుందని చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలో కడపలో కూడ ఆ స్థాయిలో ఓ పరిశ్రమ ఏర్పాటుపై సీఎం ప్రకటన చేయవచ్చు అని కీలక నేతలు విశ్వాసంతో ఉన్నారు. కడపలో మహానాడు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్న వెంటనే ఇదే విశయమై కొందరు ముఖ్య నేతలు సీఎం వద్ద ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ వద్ద ప్రస్తావించినట్లు కూడ తెలిసింది. అయితే అధికార పార్టీ పండుగగా భావించే మహానాడులో చంద్రబాబు ప్రకటనపైనే ప్రజలు కోటి ఆశలతో ఎదురు చూస్తున్నారు. పార్టీకి ప్రజల్లో మరింత విశ్వాసం పెరగాలన్న పార్టీకి భవిష్యత్తు ఉండాలన్న మరచిపోని మధుర స్మృతిగా మిగిలిపోవాలన్నా ప్రజలు ఊహించని అభివృద్ధి జరగాలి. అప్పుడే పార్టీకి ప్రజలు బ్రహ్మరధం పడతారు. తెలుగుదేశం అధినాయకత్వం కూడ ఊబహించనీ విధంగా ఉమ్మడి కడప జిల్లాలో రాజంపేట, బద్వేల్, పులివెందుల తప్ప అన్ని అసెంబ్లీ స్థానాల్లో కూటమికి ప్రజలు జై కొట్టారు అంటే ప్రజల్లో తెలుగుదేశం పార్టీ పట్ల మంచి నమమ్కం కుదిరినట్లే కదా ఆ నమ్మకాన్ని ప్రజల్లో మరింత పెంచేందుకు చంద్రబాబు మహానాడు వేదికగా ప్రకటించే వరాలపైనే పార్టీ భవిష్యత్తు కూడ ఆధారపడి ఉంటుందనడంలో సందేహం లేదు. అయితే ఏమి వరాలు బాబు ఇస్తారోన్నదే అసలు ప్రశ్న. 3రోజుల్లో చివరి రోజున ఈ వరాలు చంద్రబాబు ప్రకటిస్తారో లేదా అన్నది వేచి చూడాల్సిందే.

# చరిత్రలో నిలిచిపోయే విధంగా కడప మహానాడు..

### నేటి నుంచి కడపలో మహా సంబరం..



కడప కార్పొరేషన్ మే 26 ప్రభాతవార్త:

కడప వేదికగా తెదేపా మహానాడు సంబరం నేటి నుంచి మూడు రోజుల పాటు ప్రారంభమవుతుంది. కడప నగరంలో తొలిసారి నిర్వహించే మహానాడు చరిత్రలో నిలిచిపోయే విధంగా ఏర్పాట్లు చేశారు. అంతా పసుపు మయంగా మారింది. కడప శివారులోని అమలాపురం నియోజకవర్గం పబ్బాపురం వద్ద 150 ఎకరాల విస్తీర్ణంలో మహానాడు ప్రాంగణంలో ఏర్పాట్లు సర్వం సిద్ధమయ్యాయి. మహానాడుకు వెళ్లే ప్రారంభ ద్వారం, విమానాశ్రయం నుంచి ఔటర్ రింగ్ రోడ్డు మీదగా ప్రాంగణానికి వచ్చే మార్గం, కడప నగర విధుల్లో పెద్దపెద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. కడప నగరం ఎటు చూసినా రోడ్డుకి ఇరువైపులా ఫ్లెక్సీలతో, పార్టీ జెండాలతో నిండిపోయింది. మొత్తం పండగ వాతావరణం సంతరించుకుంది. భారీగా అలంకరణ చేపట్టారు. ప్రాంగ్రం నుంచి 10 కిలోమీటర్ల పొడవున పులివెందుల, తాడిపత్రి, కర్నూలు, బద్వేలు, రాజంపేట, రాయచోటి మార్గాల్లో భారీ ఎత్తున అలంకరణలు చేపట్టారు. మహానాడు బ్యానర్లు, కటౌట్లు ఫ్లెక్సీలు, హోర్డింగ్లు, జండాలతో దారులన్నీ పసుపు మయమయ్యాయి. అన్నమయ్య, వైఎస్ఆర్ జిల్లాల నుంచి దాదాపు 3 లక్షల మందిని సమీకరించడమే లక్ష్యంగా నేతలు పనిచేస్తున్నారు. ఉమ్మడి కడప జిల్లాలో 2.10 లక్షలుగా లక్ష్యం నిర్దేశించురు. ఇందులో 50వేల వంతున కడప, కమలాపురం నియోజకవర్గాలకు లక్ష్యాలు కేటాయించారు. ఆయా నియోజకవర్గాలకు మంత్రులు ఎమ్మెల్యేలను ఇంచార్జ్ లుగా నియమించారు. వీరంతా ఆయా నియోజకవర్గాలలో సమావేశమై గ్రామాల వారిగా జన సమీకరణ పై సమీక్షించారు. రాయలసీమ వాసుల ఆకాంక్షలు నెరవేర్చల కడపలో మహానాడు నిర్వహిస్తున్నట్లు మంత్రి అచ్చం నాయుడు తెలిపారు. మహానాడు ఏర్పాట్లపై సహచర మంత్రులు కీలక నేతలతో సమావేశంలో రాయలసీమ డిక్లరేషన్ పై ప్రధానంగా చర్చించినట్లు తెలిపారు. ఈనెల 29న జరిగే బహిరంగ సభకు 5 లక్షల మందికి పైగా తరలి వస్తున్నట్లు తెలిపారు. గతంలో జరిగిన మహానాడుకు భిన్నంగా కడప మహానాడు ఉంటుందని పేర్కొన్నారు. వేడుక ప్రాంగణంలో వివిధ కమిటీల సభ్యులైన మంత్రులు అచ్చం నాయుడు, గొట్టిపాటి రవి, నారాయణ, కొల్లు రవీంద్ర, నిమ్మల రామానాయుడు, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, పార్థసారథి, బీసీ జనార్దన్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్, మాజీ మంత్రి దేవినేని ఉమా, ఎమ్మెల్సీలు అలపాటి రాజా, రాంగోపాల్ రెడ్డిలు తదితరులు సమీక్షించారు. మంగళవారం ఉదయం 8:30 గంటలకు ప్రతినిధుల నమోదుతో మహానాడు ప్రారంభం కానుందని కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, పోలీస్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులురెడ్డి (వాసులు) తెలిపారు. అనంతరం పార్టీ చరిత్రను వివరిస్తూ రూపొందించిన ఫోటో ఎగ్జిబిషన్, రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తారన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులతో మహానాడు లాంఛనంగా ప్రారంభం కానున్నట్లు చెప్పారు. ఇటీవల మరణించిన నాయకులు, కార్యకర్తలకు సంతాపం ప్రకటిస్తారని చెప్పారు. పార్టీ ప్రధాన కార్యదర్శి నివేదిక ఉదయం 11. 30 నిమిషాలకు రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు స్వాగత ప్రసంగం, పార్టీ జమ ఖర్చులపై కోశాధికారి నివేదిక ఉంటుందని, 11.50కి టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభో ఉపన్యాసం చేస్తారని వెల్లడించారు. తొలిరోజు పార్టీ ప్రతినిధుల సభ జరుగుతుందని, సంస్థాగత నిర్మాణం, భవిష్యత్తు కార్యాచరణ, పార్టీ మోలిక సిద్ధాంతాలపై నేతలు దిశా నిర్దేశం చేస్తారన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రూపొందించిన ఆరు సూత్రాల ఆవిష్కరణ, నియమావళిలో సవరణలపై ప్రధానంగా చర్చ జరుగుతుందని చెప్పారు. రెండో రోజు ప్రతినిధుల సభతో పాటు పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా నివాళి, ఆరు సూత్రాల్లోని వివిధ అంశాలు, ఏడాదిపాలలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన ముసాయిదా తీర్మానాలపై విస్తృతంగా చర్చించి ఆమోదించనున్నారని కూడా వెల్లడించారు.

## మహానాడు ఏర్పాట్లపై...

కడప మే 26, ప్రభాతవార్త బ్యూరో



కడప మహానాడు ఏర్పాట్లపై ఆర్టీసీ రీజనల్ ఆఫీస్‌లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి సహచర మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి జిల్లా ఎస్పీలు, సిఐడి అధికారులకు మహానాడు జరిగే రూట్ మ్యాప్ గురించి వివరించడం జరిగింది. ఈ మహాసభను విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్ అధికారులందరూ సమన్వయంగా ముందుకు సాగుతూ.. మహానాడులో పాల్గొనే కార్యకర్తలు మరియు ప్రజలకు సకల వసతులు కలిపించాలనీ అధికారులకు ఆదేశించారు..